కోనరావుపేటలోని కస్తూర్బాగాంధీ విద్యాలయంలో విద్యార్థినులతో కలిసి సహపంక్తి భోజనం చేస్తున్న అదనపు కలెక్టర్ భీమ్యానాయక్

మెరుగైన విద్యనందించాలి

కోనరావుపేట, ఆగస్టు 23: ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలని అదనపు కలెక్టర్ భీమ్యానాయక్ పేర్కొన్నారు. మర్తనపేటలో ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రం, కోనరావుపేటలో కస్తూర్బాగాంధీ విద్యాలయం, మరిమడ్లలోని ఏకలవ్య గురుకుల బాలుర పాఠశాలను తనిఖీ చేశారు. ప్రాథమిక పాఠశాలలోని తరగతి గదులు, వంట గది, చేపట్టిన పనులను పరిశీలించారు. కస్తూర్బా విద్యాలయంలో విద్యార్థులతో ముచ్చటించి, వసతులపై ఆరాతీశారు. విద్యార్థినులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. అంగన్‌వాడీ కేంద్రం తనిఖీ చేసి పూర్వ ప్రాథమిక విద్య కేంద్రం అమలుతీరును పరిశీలించారు. ఇక్కడ డీఈవో రమేశ్‌కుమార్, తహసీల్దార్ విజయప్రకాశ్‌రావు, ప్రిన్సిపాల్ ఇందిరా, తదితరులు ఉన్నారు.

ఘనంగా జాతీయ అంతరిక్ష దినోత్సవం

వేములవాడ రూరల్: అంతరిక్ష దినోత్సవంలో పాల్గొన్న ఉపాధ్యాయులు

వేములవాడ రూరల్/బోయినపల్లి, ఆగస్టు 22: రుద్రవరం ప్రభుత్వ పాఠశాలలో జాతీయ అంతరిక్ష దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా జరుపుకొన్నారు. అంతరక్షానికి సంబంధించిన నమూనాలైన సౌరకుటుంబం, గ్రహాలు, చంద్రయాన్-3, విక్రమ ల్యాండర్, ప్రజ్ఞాన్‌రోవర్, సూర్యగ్రహణం, చంద్రగ్రహణం, చంద్రుడి ఆకృతితో మార్పులు, స్పేస్ స్టేషన్, భూకృతిమ ఉపగ్రహాలు, తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అలాగే వేములవాడ మున్సిపల్ పరిధిలోని శాత్రాజుపల్లి రోడ్డులోని గురుకుల డిగ్రీ కళాశాలలో జాతీయ అంతరిక్ష దినోత్సవాన్ని నిర్వహించారు. డిగ్రీ విద్యార్థులు అంతరిక్ష అంశాలకు సంబంధించిన చార్ట్స్, పోస్టర్‌ను ప్రదర్శించారు. ఇక్కడ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పీ శ్రీనివాస రామలింగేశ్వరశర్మ, వైస్‌ప్రిన్సిపాల్ లావణ్య, ఫిజిక్స్ విభాగాధిపతి సుమలత, అఖిల, రుద్రవరం పాఠశాల హెచ్ఎం మాధవిలత, టీచర్లు, విద్యార్థులు ఉన్నారు.

* బోయినపల్లి మండలంలో విలాసాగర్‌లోని జడ్పీ పాఠశాలలో జాతీయ అంతరిక్ష దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఇస్రో ఆకృతి ప్రదర్శించారు. తర్వాత అంతరిక్ష రంగంపై క్విజ్ పోటీలు నిర్వహించి, చంద్రయాన్ పోస్టర్‌ను రూపొందించారు. విద్యార్థులు చదవుతో పాటు అన్ని రంగాల్లో రాణించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని హెచ్ఎం రాజిరెడ్డి కోరారు. అనంతరం విజేతలకు బహుమతులు అందించారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
PLOT FOR SALE
★కరీంనగర్ హైవే ఫేస్ ఫేసింగ్‌కి DTCP, ఓపెన్ ప్లాట్స్, బెంగళూరు హైవేకి, అతి దగ్గరలో అతి తక్కువ ధరలకే ప్లాట్స్ అమ్మబడును. బ్యాంక్ లోన్ Available, ఫోన్: 8885731233, 9948033142.
NT- 326217

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

నేరాల నియంత్రణకే కార్డన్‌సెర్చ్: డీఎస్పీ

వీర్నపల్లి, ఆగస్టు 23: నేరాల నియంత్రణకే పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో కార్డన్ సెర్చ్ నిర్వహిస్తున్నట్లు డీఎస్పీ చంద్రశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఆయన రంగంపేటలో సిబ్బందితో కలిసి కార్డన్ సెర్చ్ నిర్వహించి, మాట్లాడారు. గ్రామాల్లో యువత వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. మద్యం తాగి, అతివేగంగా వాహనాలు నడపవద్దని కోరారు. మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. గ్రామాల్లోకి అనుమానితులు వస్తే సమాచారం ఇవ్వాలని కోరారు. అనంతరం వీర్నపల్లి మాజీ సర్పంచ్ దినకర్ గ్రామానికి చెందిన ఒకరిపై ఫిర్యాదు చేయగా, ఎస్సీ, ఎస్టీ కేసు నమోదైంది. ఈ క్రమంలో డీఎస్పీ విచారణ చేపట్టారు. ఇక్కడ సీఐ శ్రీనివాస్‌గౌడ్, ఎస్ఐలు ఎల్లాగౌడ్, రామ్మోహన్, గణేశ్, సిబ్బంది ఉన్నారు.

ప్రభుత్వ దవాఖానల్లో

ప్రసవాల సంఖ్య పెంచాలి

సిరిసిల్ల రూరల్: కేజీబీవీ పాఠశాలలో పాఠాలు బోధిస్తున్న కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా

- సీజనల్ వ్యాధులపై దృష్టిసారించాలి
- కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా
- నేరెళ్ల పీహెచ్‌సీ, కేజీబీవీ పాఠశాల తనిఖీ

సిరిసిల్ల రూరల్, ఆగస్టు 23: ప్రభుత్వ దవాఖానల్లో ప్రసవాల సంఖ్య పెంచాలని, సీజనల్ వ్యాధులపై ప్రత్యేక దృష్టిసారించాలిన కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా పేర్కొన్నారు. తంగళ్లపల్లి మండలం నేరెళ్లలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం ఆయన తనిఖీ చేశారు. ల్యాబ్, ఫార్మసీ, వ్యాక్సిన్లు, ఓపీ, కాన్పుల రిజిష్టర్, ఫ్రిడ్జ్‌లో వ్యాక్సిన్ తనిఖీ చేసి వివరాలు తెలుసుకున్నారు. రోజు దవాఖానకు వచ్చే ఓపీ సంఖ్యను తెలుసుకుని, కుక్క కాటు, డెంగ్యూ టెస్ట్ కిట్లపై ఆరా తీయగా, డాక్టర్ రేఖ వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ వైద్య సేవలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఇక్కడే అన్ని పరీక్షలు, వైద్యం అందించాలని సూచించారు. దవాఖాన ఆవరణను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. దవాఖానకు కిట్లు, మందులు అసవరం ఉంటే సమాచారం ఇవ్వాలని ఆదేశించారు.

పాఠాలు చెప్పిన పాలనాధికారి..

తంగళ్లపల్లి మండలం పద్మనగర్ శివారులోని కేజీబీవీ పాఠశాలను కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా శుక్రవారం సందర్శించారు. తరగతి గదుల్లోకి వెళ్లి విద్యార్థులతో పాఠ్యాంశాలు చదివించి, పాఠాలు బోధించారు. మ్యాథ్స్, ఇంగ్లిష్, సైన్స్ సబ్జెక్టుల్లో ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు. అంతకుముందు పాఠశాల ఆవరణ, కిచెన్, వంట సామగ్రి, స్టోర్ రూమ్‌ను పరిశీలించారు. ఇక్కడ పీజీ సీఆర్టీ సంతోషిని, ఉపాధ్యాయులు, తదితరులు ఉన్నారు.

25న మెగా జాబ్‌మేళా

కలెక్టరేట్, ఆగస్టు 23: వేములవాడలో ఈ నెల 25న నిర్వహించే మెగా జాబ్‌మేళాను నిరుద్యోగ యువతీయువకులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా శుక్రవారం ఒక ప్రకటన పేర్కొన్నారు. హైదరాబాద్‌కు చెందిన 50కిపైగా ప్రముఖ కంపెనీలతో వేములవాడ పట్టణంలోని మహాలింగేశ్వర గార్డెన్స్‌లో ఆదివారం మెగా జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్టు చెప్పారు. అపోలో ఫార్మసీ, శుభగృహ అనుభవ్ సాఫ్ట్, వరుణ్ మోటార్స్, ఐటీసీ ఫుడ్స్, రానే బ్రేక్ లైనర్స్ మాన్యుఫ్యాక్చరింగ్ కంపెనీ తోపాటు ప్రముఖ కంపెనీలు, విప్రో, ఇన్ఫోసిస్ వంటి సాఫ్ట్‌వేర్ కంపెనీల అనుబంధ సంస్థలు ఐదు వేలకు పైగా ఉద్యోగాలను ఆఫర్ చేస్తున్నాయని తెలిపారు. పదో తరగతి నుంచి పీజీ వరకు ఉత్తీర్ణత సాధించిన జిల్లాలోని నిరుద్యోగ యువతీయువకులు మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

బాలికల భద్రతకు ప్రాధాన్యం

మాట్లాడుతున్న ఎస్పీ అఖిల్ మహాజన్

- ఎస్పీ అఖిల్ మహాజన్

తెలంగాణ చౌక్/ముస్తాబాద్/ఇల్లంతకుంట, ఆగస్టు 23: బాలికల భద్రతకు జిల్లా పోలీస్‌శాఖ అధిక ప్రాధాన్యం ఇస్తున్నదని ఎస్పీ అఖిల్‌మహాజన్ పేర్కొన్నారు. ఫోక్సో పై చైతన్యం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం జిల్లా కేంద్రంలోని వెంకంపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు అవగహన కల్పించి, మాట్లాడారు. విద్యార్థులకు ఫోక్సో పై చైతన్యం పేరుతో పోక్సో యాక్ట్, గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌పై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. బాలికలు, చిన్నారులపై నేరాలకు పాల్పడితే ఈ చట్టం ప్రకారం కఠిన శిక్షలు పడే అవకాశం ఉంటుందని తెలిపారు. సామాజిక మాధ్యమాలు వినియోగించేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఏదైనా సమస్యలుంటే షీ టీం నంబర్ (87126-56425) కి కాల్‌చేసి ఫిర్యాదు చేయాలని వివరించారు. ఇక్కడ ఏఎస్పీ చంద్రయ్య, డీఎస్పీ చంద్రశేఖర్‌రెడ్డి, టౌన్ సీఐ కృష్ణ, జిల్లా సంక్షేమాధికారి లక్ష్మీరాజం, ఎస్ఐ, సిబ్బంది ఉన్నారు. అదేవిధంగా ముస్తాబాద్‌లోని బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థినులకు చట్టాలపై ఎస్ఐ గణేశ్ అవగాహన కల్పించారు. ఇక్కడ హెచ్ఎం రవీందర్, డాక్టర్ అర్చన. సిబ్బంది ఉన్నారు. అలాగే ఇల్లంతకుంట మండల కేంద్రంలోని వాణినీకేతన్ పాఠశాలలో విద్యార్థినులకు ఎస్ఐ శ్రీకాంత్‌గౌడ్ చట్టాలపై అవగాహన కల్పించారు. ఆపద సమయంలో డయల్ 100 నంబర్‌కి గానీ, 1098కి కాల్ చేయాలన్నారు. ఇక్కడ కరెస్పాండెంట్ తూంకుంట శ్రీనివాస్‌రెడ్డి, ప్రిన్సిపాల్ శ్రీనిధి, తదితరులు ఉన్నారు.

గంజాయిని నిర్మూలిద్దాం

తెలంగాణ చౌక్, ఆగస్టు 23: గంజాయి నిర్మూలనకు ప్రతిఒక్కరూ సహకారం అందించాలని ఎస్పీ అఖిల్‌మహాజన్ కోరారు. శుక్రవారం సిరిసిల్ల పట్టణంలో గంజాయిపై అవగాహన కల్పించడానికి ప్రచార రథాన్ని ప్రారంభించి, మాట్లాడారు. గంజాయి రహిత జిల్లాగా మార్చడానికి జిల్లా పోలీస్‌శాఖ వినూత్న కార్యక్రమాలు చేపడుతూ ప్రజలకు అవగాహన కల్పిస్తున్నదని తెలిపారు. ఎవరైనా గంజాయి విక్రయించినా, సేవించినట్టు సమాచారం ఉంటే నంబర్‌కి (87126 563 92) కాల్ చేసి సమాచారం ఇవ్వాలన్నారు.

అంబులెన్స్ బోల్తా

సిరిసిల్ల రూరల్, ఆగస్టు 23: తంగళ్లపల్లి మండలం బద్దెనపల్లి శివారులో శుక్రవారం అంబులెన్స్ వాహనం బోల్తా పడింది. హైదరాబాద్ నుంచి వేములవాడకు వెళ్తున్న క్రమంలో మార్గమధ్యంలో సిద్దిపేట-సిరిసిల్ల రహదారిలో బద్దెనపల్లి శివారుకు చేరుకోగానే అదుపు తప్పి రహదారి పక్కన చెట్ల పొదల్లోకి దూసుకెళ్లింది. ఈ క్రమంలో అంబులెన్స్‌లోని పేషంట్‌తోపాటు అతడి బంధువుకు స్వల్ప గాయాలయ్యాయి. స్థానికులు 108 అంబులెన్స్‌కి సమాచారం ఇవ్వగా, క్షతగాత్రులను వేములవాడ దవాఖానకు తరలించారు.

కొనసాగుతున్న ఎత్తిపోతలు

ఇల్లంతకుంట, ఆగస్టు 23: అనంతగిరి శివారులోని అన్నపూర్ణ ప్రాజెక్టుకు శుక్రవారం బహుబలి మోటార్ల ద్వారా 6,440 క్యూసెక్కుల నీటిని ఎత్తిపోసినట్టు ఏఈ సమరసేన తెలిపారు. మిడ్‌మానేర్ నుంచి గ్రావిటీ కెనాల్ ద్వారా తిప్పాపూర్ పంప్‌హౌస్‌లోకి గోదావరి జలాలు రాగా, బహుబలి మోటార్ల ద్వారా అన్నపూర్ణలోకి ఎత్తిపోస్తున్నారు. ప్రస్తుతం ప్రాజెక్టులో 1.25 టీఎంసీలు నిల్వ ఉండగా, రంగనాయక సాగర్‌కు గ్రావిటీ కెనాల్ ద్వారా విడుదల చేశారు.

ఎస్సారార్‌లో 17.78 టీఎంసీలు నిల్వ

బోయినపల్లి, ఆగస్టు 23: మాన్వాడలోని శ్రీ రాజరాజేశ్వర జలాశయంలో ప్రస్తుతం 27.54 టీఎంసీలకు గానూ 17.78టీఎంసీలు నిల్వ ఉన్నట్టు జలాశయం ఇంజినీరింగ్ అధికారులు తెలిపారు. కరీంనగర్ జిల్లా రామడుగు మండలం లక్ష్మీపూర్ గాయత్రీ పంప్‌హౌస్ నుంచి వరద కాలువ ద్వారా 6,410 క్యూసెక్కుల జలాలు రాగా, 110క్యూసెక్కుల అవుట్‌ఫ్లో ఉన్నట్లు చెప్పారు.

34వ వార్డులో ఫ్రైడే డ్రైడే

సిరిసిల్ల టౌన్, ఆగస్టు 23: పట్టణంలోని 34వ వార్డులో కౌన్సిలర్ దార్ల కీర్తన ఆధ్వర్యంలో శుక్రవారం డ్రై డే నిర్వహించారు. కౌన్సిలర్ ఇంటింటికీ తిరిగి పరిసరాల శుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు. వర్షం నీరు నిల్వ ఉంటే దోమలు వ్యాప్తిచెంది వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని తెలిపారు. అధికారుల సూచనలు పాటిస్తూ ప్రజలు ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు.

జీరో బిల్లు, గ్యాస్ సబ్సిడీ ఇంకెప్పుడు ?

మండల పరిషత్‌లో అర్జీలు పెట్టుకుంటున్న వినియోగదారులు

ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 23: ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్నప్పటికీ విద్యుత్ జీరో బిల్లు, గ్యాస్ సబ్సిడీ రాకపోవడంతో రోజురోజుకూ అర్జీదారుల సంఖ్య పెరుగుతూనే ఉన్నది. ప్రభుత్వం ఓ వైపు విజయవంతంగా జీరో బిల్లు అమలవుతుంది. రూ.500కే గ్యాస్ సిలిండర్ ఇస్తున్నట్లు ఊదరగొడుతున్నప్పటికీ.. క్షేత్రస్థాయిలో చాలా మందికి వర్తించడం లేదు. దీంతో లబ్ధిదారులంతా మరోసారి దరఖాస్తు చేసుకోవడానికి మండల పరిషత్ కార్యాలయానికి క్యూ కడుతున్నారు. ప్రజాపాలన సందర్భంగా మండలంలో అధికారులకు అర్జీ పెట్టుకొని వారు 38 మంది అయితే.. అర్జీ పెట్టుకున్నా లబ్ధి చేకూరని వారి నుంచి ఇప్పటి వరకు 1,775అప్లికేషన్లు వచ్చినట్లు ఎంపీడీవో సత్తయ్య తెలిపారు.

చట్టం ముందు అందరూ సమానులే

- జిల్లా సంక్షేమశాఖ అధికారి లక్ష్మీరాజం

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా సంక్షేమశాఖ అధికారి లక్ష్మీరాజం

వేములవాడ, ఆగస్టు 23: చట్టం ముందు అందరూ సమానమేనని.. తప్పుచేసిన వారికి శిక్ష పడుతుందని జిల్లా సంక్షేమశాఖ అధికారి లక్ష్మీరాజం పేర్కొన్నారు. ఎస్పీ అఖిల్ మహాజన్ సూచన మేరకు వేములవాడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు ఫోక్సోపై చైతన్యం పేరుతో అవగాహన ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బాలికలు, చిన్నారులపై నేరాలకు పాల్పడే వారికి ఫోక్సో చట్టం ప్రకారం జీవితఖైదీ వంటి శిక్షలు పడే అవకాశం ఉందన్నారు. ఎవరైనా తప్పుచేస్తే కఠిన శిక్ష పడుతుందని చెప్పారు. విద్యార్థులు చక్కటి లక్ష్యాలను ఎంచుకోవాలని సూచించారు. ఇక్కడ చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ కటకం అంజయ్య, పట్టణ సీఐ వీరప్రసాద్, హెచ్ఎం రాజరత్నం, షీ టీం ఏఎస్ఐ ప్రమీల, తదితరులు ఉన్నారు.

మాలల ఐక్య పోరాట కమిటీ ఎన్నిక

కోనరావుపేట, ఆగస్టు23: మండల కేంద్రంలో మాలల ఐక్య పోరాట సమితి నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడి గా మందాల శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా మందాల భూమయ్య, ఎడ్ల సుధాకర్, కార్యదర్శిగా కులేరు బాబు, ప్రధాన కార్యదర్శిగా నక్క పరశురాములు, కోశాధికారిగా ఎర్రవెల్లి ప్రసాద్, గౌరవ సలహాదారుడిగా కులేరు చంద్రయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఇక్కడ మాలల ఐక్యవేదిక జిల్లా కన్వీనర్ తుంగ శివరాజు, కో కన్వీనర్ జక్కుల యాదగిరి, నాలుక సత్యం, బుర యాదగిరి, జిల్లా కమిటీ సభ్యులు అంగూరి సుధాకర్ ఉన్నారు.

ఘనంగా వరలక్ష్మీ వ్రతం

వేములవాడ టౌన్, ఆగస్టు 23: రాజన్న అనుబంధ దేవాలయమైన శ్రీ మహాలక్ష్మి ఆలయంలో మహిళలు వరలక్ష్మీ వేడుకలను శుక్రవారం ఘనంగా జరుపుకొన్నారు. మంగళవాయిద్యాలతో అర్చకులు మహాలక్ష్మీ ఆలయానికి చేరుకుని అమ్మవారికి పూజలు చేశారు. అనంతరం ఆలయంలో హవనం నిర్వహించారు. మహిళలు కంకుమార్చనలు చేసుకుని, అమ్మవారిని దర్శించుకున్నారు. తర్వాత భక్తిశ్రద్ధలతో ఒడిబియ్యం పోశారు. ఒకరికొకరు వాయినాలు ఇచ్చుకుని మురిసిపోయారు.

అమ్మవారికి ఒడి బియ్యం పోస్తున్న మహిళలు

మెడికల్ క్యాంప్

కోనరావుపేట, ఆగస్టు 23: మరిమడ్ల ఏకలవ్య గురుకుల పాఠశాలలో మెడికల్ క్యాంప్ నిర్వహించారు. విద్యార్థులకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. అనంతరం వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరం ఉన్నవారికి మందులు అందజేశారు. మెడికల్ క్యాంప్‌ను అదనపు కలెక్టర్ భీమ్యానాయక్ సందర్శించారు. వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇక్కడ వైద్యాధికారి వేణుమాధవ్, ఆర్‌బీఎస్‌కే బృందం, ప్రిన్సిపాల్ ఉన్నారు.

ప్రిన్సిపాల్‌కు సన్మానం

చందుర్తి, ఆగస్టు 23: బదిలీపై వెళ్తున్న చందుర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జీ మల్లేశంను శుక్రవారం ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశంలో అధ్యాపకులు సన్మానించారు. ఇక్కడ విద్యార్థులు, అధ్యాపకులు ఉన్నారు.

'ఏకలవ్య గురుకులం'లో మెడికల్ క్యాంప్

కోనరావుపేట, ఆగస్టు 23: మరిమడ్ల ఏకలవ్య గురుకుల పాఠశాలలో మెడికల్ క్యాంప్ నిర్వహించారు. విద్యార్థులకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. అనంతరం వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరం ఉన్నవారికి మందులు అందజేశారు. మెడికల్ క్యాంప్‌ను అదనపు కలెక్టర్ భీమ్యానాయక్ సందర్శించారు. వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇక్కడ వైద్యాధికారి వేణుమాధవ్, ఆర్‌బీఎస్‌కే బృందం, ప్రిన్సిపాల్ ఉన్నారు.

ప్రతిభా పాటవ పోటీలు

సిరిసిల్ల టౌన్, ఆగస్టు 23: తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్ అసోసియేషన్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (శివనగర్)లో విద్యార్థులకు ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. 'తల్లిదండ్రులు ప్రత్యక్ష దేవుళ్లు.. వారిని కష్ట పెట్టకూడదు' అంశంపై నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేసి అభినందించారు. ఇక్కడ అసోసియేషన్ అధ్యక్షుడు చేపూరి బుచ్చయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ జనపాల శంకరయ్య, శివనగర్ జడ్పీహెచ్ఎస్ హెచ్ఎం మోతీలాల్, వెంకంపేట జడ్పీహెచ్ఎస్ హెచ్ఎం దేవయ్య, ఉపాధ్యాయులు ఉన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరం

గంభీరావుపేట, ఆగస్టు 23: మండల కేంద్రంలోని రెడ్డి సంఘ భవనంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. మడేకర్ చారిటబుల్ ట్రస్టు కరీంనగర్ ఆధ్వర్యంలో 48మందికి కంటి పరీక్షలు చేసి, అందులో 13మందికి ఆపరేషన్ అవసరం ఉన్నట్లు గుర్తించామని వైద్యుడు చింతల ప్రభాకర్ తెలిపారు. ఆపరేషన్ కోసం కరీంనగర్ రేకుర్తి కంటి దవాఖానకు తరలించామని చెప్పారు. ఓం బయోటెక్ ఆధ్వర్యంలో ఉచితంగా చుక్కల మందులు అందించారు. ఇక్కడ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు నేవూరి కమలాకర్‌రెడ్డి, సభ్యులు ఉన్నారు.

పెద్దమ్మతల్లి విగ్రహ ప్రతిష్ఠాపనలో మాట్లాడుతున్న విప్ శ్రీనివాస్

ప్రజలపై అమ్మవారి దయ ఉండాలి

వేములవాడ రూరల్, ఆగస్టు 23: ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని పెద్దమ్మ తల్లి అమ్మవారిని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వేడుకున్నారు. వేములవాడ మండలం చీర్లవంచ గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవానికి ఆయన హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఆయన వెంట మున్సిపల్ వైస్‌చైర్మన్ బింగి మహేశ్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు పిల్లి కనకయ్య, దేవరాజు, రాములు, ఆగయ్య, కనకయ్య, రాజు, లింగయ్య, తదితరులు ఉన్నారు.

పరిసరాలు శుభ్రంగా ఉండేలా చూడాలి

సిరిసిల్ల టౌన్: జిల్లా దవాఖానలో యువకుడి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుంటున్న డీఎంహెచ్‌వో వసంతరావు

సిరిసిల్ల టౌన్/చందుర్తి, ఆగస్టు 23: పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని జిల్లా వైద్యాధికారి వసంతరావు అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రధాన దవాఖానతోపాటు చందుర్తిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవనం, మూడపల్లిలోని ఆరోగ్య ఉప కేంద్రాన్ని సందర్శించారు. జిల్లా దవాఖానలో డెంగ్యూ కేసులు నమోదు కాగా, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశాల మేరకు పరిశీలించారు. అనంతరం జ్వరంతో బాధపడుతున్న వారి ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. చందుర్తిలో నిర్మాణంలో ఉన్న దవాఖాన భవనాన్ని పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. ఆయన వెంట డీసీహెచ్ఎస్ పెంచలయ్య, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ వంశీ, పోగ్రాం ఆఫీసర్ డాక్టర్ నయీం పాషా, చందుర్తి వైద్యాధికారి సంపత్‌కుమార్, సిబ్బంది ఉన్నారు.

వివాహ వేడుకకు హాజరు

ఇల్లంతకుంట: వధూవరులను ఆశీర్వదిస్తున్న మాజీ ఎమ్మెల్యే రసమయి

ఇల్లంతకుంట, ఆగస్టు 23: ఆరెపల్లికి చెందిన బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు బుర్ర సూర్యగౌడ్ వివాహం శుక్రవారం రేపాకలోని కల్యాణ మండపంలో జరిగింది. ఈ వేడుకకు మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్, జడ్పీ మాజీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు, నాయకులు హాజరై వధూవరులను ఆశీర్వదించారు.

సిరిసిల్ల టౌన్, ఆగస్టు 23: సిరిసిల్ల పట్టణంలోని పలు కల్యాణ మండపాల్లో శుక్రవారం జరిగిన వివాహ వేడుకలకు మున్సిపల్ చైర్పర్సన్ జిందం కళ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఇక్కడ బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణి, కౌన్సిలర్ అన్నారం శ్రీనివాస్, దార్ల సందీప్, తదితరులు ఉన్నారు.

నిందితులను కఠినంగా శిక్షించాలి

ముస్తాబాద్: మండల కేంద్రంలో ర్యాలీ తీస్తున్న విద్యార్థినులు

వేములవాడ/ముస్తాబాద్, ఆగస్టు23: కొల్‌కత్తాలో మెడికల్ విద్యార్థిపై హత్యాచారం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షుడు సాయిభరత్ డిమాండ్ చేశారు. శుక్రవారం వేములవాడ పట్టణంలోని తెలంగాణచౌక్‌లో నిరసన వ్యక్తం చేశారు. అలాగే ముస్తాబాద్ మండల కేంద్రంలో మహర్షి ఇంగ్లిష్ మీడియం స్కూల్ విద్యార్థులు ప్లకార్డులతో ర్యాలీ తీశారు. మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలపై నాటక ప్రదర్శన నిర్వహించారు.

రైతులందరికీ రుణమాఫీ చేయాలి

బోయినపల్లి, ఆగస్టు 23: అర్హులైన రైతులందరికీ రుణమాఫీ చేయాలని తహసీల్దార్ పుష్పలతకు బీజేపీ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఎన్నికల సమయంలో అందరికీ రుణమాఫీ చేస్తామని ప్రకటించి.. ఇప్పుడేమో ఆంక్షల పేరిట 40శాతం మంది రైతులకే మాఫీ చేయడం సరికాదని మండిపడ్డారు. ఇక్కడ నాయకులు నరసింహచారి, పరశురాములు, గంగయ్య, అనిల్‌కుమార్, ప్రసాద్, సాయి, రజనీకాంత్, తదితరులు ఉన్నారు.

అసహనం ఆవరించిందా..?

- బీఆర్ఎస్‌కు ప్రతిగా కాంగ్రెస్ నిరసన
- కొద్ది మంది కార్యకర్తలే హాజరు

నిరసనలో పాల్గొనేందుకు గ్రామాల నుంచి వచ్చిన కార్యకర్తలు

ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 23: రైతు రుణమాఫీ సంపూర్ణంగా చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ పార్టీ నాయకులు గురువారం నిరసన కార్యక్రమం చేపట్టిన విషయం తెలిసిందే. ఇందుకు ప్రతిగా శుక్రవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన చేపట్టగా, రైతుల మద్దతు లభించలేదు. బీఆర్ఎస్ చేపట్టిన నిరసనలో వందకు పైగా కార్యకర్తలు, రై